తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

2 మార్చి 2024

సంపుటి : 01

సంచిక :274

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మేడిగడ్డ వద్ద బిఆర్ఎస్ వీరంగం



- అనుమతి లేకున్నా దూసుకుపోయిన కార్యకర్తలు
- పోలీసులను అడ్డుకునే యత్నం



తరంగాలు-జయశంకర్ భూపాలపల్లి,

మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీను సందర్శించ డానికి బీఆర్ఎస్పార్టీ శుక్రవారం నాడు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు దగ్గరకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. అయితే ప్రాజెక్టు లోపలికి వెళ్లేందుకు పార్టీ శ్రేణులను పోలీసులు అనుమతించలేదు. దాంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. బ్యారేజీ మెయిన్ గేటు మూసి కార్యకర్తలను బ్రిడ్జి మీదకు పోలీసులు వెళ్లనివ్వలేదు. లోపలికి వెళ్లనివ్వాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కార్యకర్తలను సముదాయించడానికి ప్రయత్నం చేసిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు గేటును తోసుకొని మేడిగడ్డ బ్యారేజీపైకి గులాబీ పార్టీ కార్యకర్తలు. వెళ్లారు. తోపులాటలో ఓఎస్డీకి గాయాలు అయ్యాయి. తొక్కిసలాటలో కిందపడ్డ కార్యకర్తలు మహిళా కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ బ్యారేజీ పైకి బీఆర్ఎస్ కార్యకర్తలు పరిగెత్తారు. దాంతో ప్రాజెక్టు -మిగతా 2 లో

## పేలిన బస్సు టైర్



### -బిఆర్ఎస్ నేతల కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం

తరంగాలు-జనగామ

చలో మేడిగడ్డ పర్యటనలో భాగంగా కాళేశ్వరం బయలుదేరిన బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌కు పెను ప్రమాదం తప్పింది. జనగామ మండలం నెల్లుట్ల సమీపంలో బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌లో ఓ బస్సు టైర్ పేలింది. దీంతో బస్సును -మిగతా 2 లో

## లాస్యనందిత రోడ్డు ప్రమాదం

### -టిప్పర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు



తరంగాలు-హైదరాబాద్

కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గత నెల 23వ తేదీ -మిగతా 2 లో

## జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ



- కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు..
- న్యాయస్థానాలు, మానవహక్కుల సంఘాలను ఆశ్రయిస్తామని స్పష్టీకరణ
- పరకాల ఘటనలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన కేటీఆర్

తరంగాలు-వరంగల్ :

పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డకు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో -మిగతా 2 లో

## 'మేడిగడ్డ'... బాగా మేశినవ్ బిడ్డా..!!

### -ట్విట్టర్‌లో కాంగ్రెస్ పోస్ట్




తరంగాలు-హైదరాబాద్,

ప్రాజెక్టుల విషయంలో అధికార కాంగ్రెస్?, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ట్విట్టర్ వేదికగా కల్వకుంట్ల కన్స్‌ట్రక్షన్స్ సమర్పించు 'మేడిగడ్డ' అనే టైటిల్ పెట్టి కేటీఆర్, కేసీఆర్ ఉన్న ఓ పోస్టర్ ను రిలీజ్ చేసింది. దీనికి'బాగా మేశినవ్ బిడ్డా..!!' -మిగతా 2 లో

## ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

### -రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు



-2 (లో )

## ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు

### -పిల్లర్లు కుంగితే రిపేర్లు చేయించుకోవాలి: పొన్నాల

తరంగాలు-హైదరాబాద్

కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అర్ధసత్య -మిగతా 2 లో

## దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్



- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

తరంగాలు-హైదరాబాద్

మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి..మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి -మిగతా 2 లో

## రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు



- విద్యావిధానంపై కమిషన్ నిర్ణయం
- అఖిలపక్షంలో చర్చించి కౌలురైతులకు చేయూత
- పౌరసమాజం నేతలతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని... త్వరలోనే వీటిని ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... మన విద్యావిధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధర్నా చౌక్‌ను తెరిచామని అన్నారు. ప్రజా భవన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించామన్నారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నా మన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కుల, మత వివక్షను పూర్తిగా తొలగించాలన్నదే వీటి ఉద్దేశమని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నామని అన్నారు. పంట -మిగతా 2 లో

## చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

తరంగాలు-ఖమ్మం:

కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. -మిగతా 2 లో



## కాంగ్రెస్ సర్కార్‌కు చిప్పచేతికిచ్చిన బిఆర్ఎస్

### -కాలేశ్వరంపై విమర్శలే తప్ప చర్యలేవీ

### -మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్



కొత్త ప్రభుత్వం చేతిలో బీఆర్ఎస్ సర్కార్ చిప్ప పెట్టిపోయిందని, బీజేపీ నేత కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించిపోయినా కొత్తగా అప్పు తీసుకునేందుకు మోదీ అవకాశం ఇచ్చారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా నడుస్తోందంటే కారణం ప్రధానేనని, పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి ఓటేయాలని మేము గర్వంగా అడుగుతామన్నారు. -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# మేడిగడ్డ వద్ద బిఆర్ఎస్ వీరంగం

(మొదటి తరువాయి)

దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి సహా మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, కడియం శ్రీహరి సహా ఇతర ముఖ్య నేతలంతా ప్రాజెక్టును పరిశీలించారు. బ్యారేజీలోని కుంగిన ప్రాంతాన్ని విజిట్ చేశారు. అయితే, ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు భారీగా ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. దీంతో పోలీసులు గేట్లు మూసేసి వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. బ్యారేజ్ మెయిన్ గేట్ ను తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు యత్నించగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. చివరకు వారు గేట్లు తోసుకుంటూ లోపలికి చొచ్చుకొచ్చారు. మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్ట్ మొత్తం రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ దుష్ప్రచారం చేయడం సరి కాదని హితవు పలికారు. ప్రభుత్వానికి తమపై పగ, కోపం ఉంటే తీర్చుకోవాలని.. అంతే తప్ప రాష్ట్రం, రైతులపై చూపించొద్దంటూ వ్యాఖ్యానించారు. 1.6 కి.మీ బ్యారేజ్ లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండూ కొట్టుకుపోయాయని.. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజీలు వచ్చాయని గుర్తు చేశారు. వాటిపై తాము రాజకీయాలు చేయలేదని.. నిపుణుల సలహాలు తీసుకుని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అటు, మేడిగడ్డలో కుంగింది 2 పిల్లర్లు మాత్రమేనని.. వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లివ్వాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని పేర్కొన్నారు. కాగా, ఫిబ్రవరి 13న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సహా, మాజీ సీఎం





కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. అయితే, ప్రభుత్వం దీనిపై తప్పుడు ప్రచారం చేస్తోందని.. ప్రజలకు నిజానిజాలు తెలియజేస్తామని బీఆర్ఎస్ నేతల బృందం చలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టును శుక్రవారం సందర్శించారు.

# దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

(మొదటి తరువాయి)

వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ..




బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్ లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.

## 'మేడిగడ్డ'... బాగా మేశినవ్ బిడ్డా..!!

(మొదటి తరువాయి)

అనే ట్యాగ్‌లైన్ ఇచ్చింది. 'మేత మేసిన మేడిపండ్లన్నీ మేడిగడ్డకు బయల్దేరినయ్..!! కాగ్‌కు ఏం తెలుసు కాకరకాయ. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులకేం తెలుసు అరటికాయ.. అన్ని బీఆర్ఎస్ బిల్డప్ బాబాయ్ లకే తెలుసు. అసలే వాళ్ళ నేత 80,000 పైగా పుస్తకాలు చదివిండాయె. ఇప్పుడు ఆ బ్రహ్మ జ్ఞానంతో ఇక్కడ బ్రహ్మాండం చెయ్యబోతున్నారు. ఆ బ్రహ్మాండమెందయ్య అంటే.. ఎక్కడో ఒక చోట కూల్ గా సెల్ఫీ తీసుకొని కూలలేదు, కుంగలేదు అంటే అయిపాయె. సిగ్గుండాలే బీఆర్ఎస్.. అదే ఉంటే అందరితో వచ్చేది. అది లేకనే ఇలా దొంగల్లా వచ్చింది.' అంటూ ట్విట్టర్‌లో టీపీసీసీ పోస్ట్ చేసింది




## ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు

(మొదటి తరువాయి)

ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతోనే నేడు అనేక జిల్లాలు సస్యశ్యామలమయ్యాయని చెప్పారు. పిల్లర్లు కుంగడం వంటి చిన్న ఘటన జరిగితే మరమత్తు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో అనే ప్రాజెక్టులు నిర్మించినప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. అప్పటికప్పుడు వాటిని మరమ్మతులు చేశారు కానీ రాజకీయాలు చేయలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొడతారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం మేడిగడ్డను సందర్శించనుంది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ ఎమ్మెల్యేలు, శాసనమండలి, పార్లమెంట్ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డకు బయల్దేరారు. వారితోపాటు సాగునీటిరంగ నిపుణులు కూడా ఉన్నారు. మేడిగడ్డ పరిశీలన తర్వాత అన్నారం బరాజీని పరిశీలించనున్నారు. అన్నారం వద్ద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టనున్నారు. ప్రజలకు వాస్తవాలను వివరించనున్నారు.

## ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం



తరంగాలు–హైదరాబాద్,

హైదరాబాద్, నగరంలో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. అయితే దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంత మయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.

# కాంగ్రెస్ సర్కార్‌కు చిప్పచేతికిచ్చిన బిఆర్ఎస్

(మొదటి తరువాయి)

కాళేశ్వరంపై చర్చ చేస్తున్నారు.. కానీ చర్యలు తీసుకోవడం లేదని, కాళేశ్వరం మొత్తం వదిలేసి కేవలం మేడిగడ్డను పట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడుతోందని, బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తులు ఉండవని.. మేము ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని కొండా విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి కూడా మోదీ వల్లనే జరుగుతోందని, రూ. 9 వేల కోట్ల అప్పు ఇవ్వలేకపోతే రాష్ట్రం చీకట్లోకి వెళ్ళేదని కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు రాహుల్ గాంధీకి ఓటేయాలని అడగలేరని, తెలంగాణలో బీజేపీకి ఎక్కువ సీట్లు ఇస్తే నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ని కలిస్తే కాంగ్రెస్‌లో చేరతున్నారని దుష్ప్రచారం చేశారని, సీఎం, మంత్రులు మోదీని కలిసినందున.. వారు కూడా బీజేపీలో చేరతారా? అని ప్రశ్నించారు. చేవెళ్లలో బీజేపీ 2 లక్షల మెజారిటీ ఓట్లతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మాటలను ఆ పార్టీ అధిష్టానం వినడం లేదని, కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని అంటున్నా.. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఒప్పుకోవడం లేదన్నారు. తనకు చేవెళ్ళ టికెట్ వచ్చినా.. రాకపోయినా పార్టీ కోసం పనిచేస్తానని.. టికెట్ ఇస్తామని తనకు కూడా ఎవరూ ఎలాంటి గ్యారెంటీ ఇవ్వలేదని కొండా విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 65 శాతం మంది ముస్లింలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలతో లబ్ది చేకూరుతుందని విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు.

## జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ

(మొదటి తరువాయి)

కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ ఎస్పీ అంబర్ కిశోర్ ఝూతో ఫోన్‌లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టంచేశారు.

## పేలిన బస్సు టైం

(మొదటి తరువాయి)

పక్కకు నిలిపివేశారు. ఆపై బస్సులోని బీఆర్ఎస్ నేతలంతా కార్లలో బయలుదేరారు. బస్సులో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే కాంతికిరణ్ సహా పలువురు నేతలు ఉన్నారు. అయితే పెను ప్రమాదం తప్పడంతో గులాబీ నేతలు ఊరిపీల్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేతల బస్సు యాత్ర జనగామ చేరుకుంది. మేడిగడ్డ సందర్శనకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందానికి పెంబర్తి ఆర్చి వద్ద జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్వాగతం


## లాస్యనందిత రోడ్డు ప్రమాదం

(మొదటి తరువాయి)

తెల్లవారుజామున పటాన్‌చెరు సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లాస్య ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన లాస్య.. ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అయితే, ఆమె ప్రయాణిస్తున్న కారు ముందుగా టిప్పర్‌ను ఢీకొని ఆ తర్వాత రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. తాజాగా, ఓఆర్ఆర్‌పై ఆమె వాహనాన్ని ఢీకొన్న టిప్పర్‌ను పటాన్‌చెరు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలిలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆ టిప్పర్‌ను గుర్తించి, సీజ్ చేశారు. దానిని నడిపిన డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లాస్య కారును ఆమె పీఏ ఆకాశ్.. నిద్రమత్తులో నడిపినట్టు తెలుస్తుంది. ముందుగా టిప్పర్.. కారును ఢకొందా లేదా కారు టిప్పర్‌ను వెనక నుంచి ఢకొ?ట్టడం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు

(మొదటి తరువాయి)



మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అందరి సూచనలు , సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని యోచిస్తున్నామని వివరించారు. రైతు భరోసా అనేది పెట్టుబడి సాయమని.. భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని అన్నారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సహాయం చేయొచ్చని వివరించారు.

## చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

(మొదటి తరువాయి)



పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఫికేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్టంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# సోమన్న జాతర గోడ ప్రతుల ఆవిష్కరణ

**-పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తరంగాలు / పాలకుర్తి

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల గురించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి. పాలకుర్తి సోమన్న జాతర మహా అద్భుతంగా జరగాలని, భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని, అధికారులు అందరూ అప్రమతంగా ఉండాలని, అదేవిదంగా సోమన్న జాతర గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో మహాశివరాత్రి జాతర జరగాలని, అధికారులు అందరూ అందుబాటులో ఉండి ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. అంతకు ముందు భక్తుల దృశ్య జాతర ఏర్పాట్లను ఆలయ అధికారులతో పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మి ప్రసన్న, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు


# గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన రమ



తరంగాలు / పాలకుర్తి

జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామ వాసి రమ (భర్త సోమశేఖర్)కు గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం రావటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామంలో మొదటి గురుకుల జూనియర్ లెక్చరర్ కావటం విశేషం. ప్రస్తుతం రమ కస్తూర్బా కాలేజ్ చిల్పూర్లో పి జి సి ఆర్ టి గా పని చేస్తుంది. మార్చి 4న ఎల్బి స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోనుంది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన యశస్విని రెడ్డి





తరంగాలు / పాలకుర్తి

పాలకుర్తి మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి. పాలకుర్తి మండలంలో దర్దపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని, అన్ని గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు కుమారస్వామి, భాస్కర్, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాయితీపై ఎల్ఈడి బల్బులు



తరంగాలు / పాలకుర్తి

నిర్మల్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో టీఎస్ రెడ్ కో సమస్త ఇంధన శాఖ వారి విద్యుత్ ఆదా కోసం వినియోగదారులకు సబ్సిడీపై ఎల్ఈడి బల్బులు సీక్వెస్ట్ క్యాపిటల్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఈడి బల్బుల వినియోగంతో అధిక విద్యుత్ నివారించవచ్చు అన్నారు. ప్రజలు రాయితీపై నాణ్యమైన 12 వాట్స్,7 వాట్స్ బల్బులను కేవలం 125 రూపాయలకే మూడు సంవత్సరాల గ్యారంటీతో అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగా%శీ% ఇన్చార్జి రమేష్ యాదవ్, సూపర్వైజర్ నరేష్, ఏజెంట్లు నితిన్, నవీన్, కార్తీక్, అనిల్ కుమార్, శ్రీనాద్ పాల్గొన్నారు. మార్చి 2, 2024 రోజున ఈ కార్యక్రమాన్ని కోతుల బాధ, లక్ష్మక్క పెళ్లిలో నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.

# ఆర్థిక అంశాల్లో సంస్కరణల పై జాతీయ సదస్సును ప్రారంభించిన

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో "ఫిన్ టెక్ ది ఇంక్లూజివ్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్" అనే అంశంపై వాణిజ్య శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత పై పాఠ్యాంశాలు రూపొందించి నేర్పడం ద్వారా భవిష్యత్ తరాలు ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా మరియు సులభంగా ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ సదస్సు సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కళాశాల కోసము సుమారు పది లక్షల విలువ గల స్టూడెంట్ డెస్కులను అందజేయనున్నట్లు తెలియజేశారు.అతిథిగా హాజరైన ఏఐసిసి సభ్యులు,పీసీసీ కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి నిత్యం అందుబాటులో ఉంటానని కేడిసి కి ఏం గ్రేడ్ రావడానికి పూర్వ విద్యార్థుల క్రుషి ఉందని ఈ కాళాశాలకు కావలసిన అభివృద్ధి,మౌలిక వసతుల కొరకు మన శాసన సభ్యులు నాయిని రాజేందర్రెడ్డి క్రుషి చేస్తాడని పేర్కొన్నారు.మన విద్యార్థుల తరగతి నూతన గదుల్లో కూర్చోవడానికి ఫర్నీచర్,డెస్కులను సమకూర్చుటకు తక్షణం అవసారినికి 10 లక్షలు తన నియోజకవర్గం అభివృద్ధి ఫండ్ నుండి మంజూరు చేసినందుకు పూర్వ విద్యార్థుల సంఘ పక్షాణ క్రుతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రాజేందర్ సదస్సును ఉద్దేశించి మొదటి రోజు కీలక ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత ఆచరణలు,డిజిటల్ ఫైనాన్స్, ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానంలో సవాళ్లు,సాంకేతిక పరిజ్ఞానము, ఆర్థిక అక్షరాస్యతకు సంబందించి రూపొందించవలసిన పాఠ్యాంశాలు, అందరికీ ఆర్థిక అక్షరాస్యతను అందించే మార్గాలు మొదలగు అంశాలపై విస్తృత ఉపన్యాసం చేశారు.అనంతరం రాష్ట్రంలోని వివిధ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు పరిశోధకులు జాతీయ సదస్సు పై వారు సిద్ధం చేసిన పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో విశ్రాంత అధ్యాపకులు సోమిరెడ్డి,భాస్కర రావు,కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లయ్య డాక్టర్ రమేష్,వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వినోదర్ రావు,సదస్సు నిర్వాహకులు లింగారెడ్డి,పావని,సుజాత,ఝాన్సీ రాణి,రాజీరు,నవీన్, స్వర్ణలత,సునీత రాణి,బాల చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన కార్యక్రమం లో పాల్గొన్న టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి



తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి

చిట్యాల మండలంలోని అందుకుతండ గ్రామంలో బీఅరేఎస్ ఎస్.టీ సెల్ మండల అధ్యక్షులు అజ్మీర నందు నాయక్ -లలిత యొక్క రెండో కుమారుడు అజ్మీర రాజేష్-అనూష ల ప్రధమ పుత్రిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత -రాజు నాయక్,మాజీ సర్పంచ్ సిద్ధంకి భాస్కర్,మాజీ ఎంపీటీసీ ములుకోజు సమ్మయ్య,అజ్మీర కళ్యాణ్ సింగ్,భూక్యా రవి,అజ్మీర పెద్ద రాజు, సదానందం,గోపి తిరుపతి,సంగ రాజేందర్,అవంచ శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మట్టెవాడ నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శుక్రవారం రోజు మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధులు చేపట్టిన తుమ్మ గోపి సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సమద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దల శివప్రసాద్,సింగారపు రమేష్,పులగం సదానందం,యూత్ కాంగ్రెస్ నాయకుడు క్రాంతి,పవన్, అశోక్,రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు



# గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి




తరంగాలు / హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను శుక్రవారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 48 వ డివిజన్ దర్గాలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జీరో బిల్ ను గృహ వినియోగ దారులకు అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఏమైతే హామీలు ఇచ్చారో ఆ ఆరు గ్యారంటీ స్కీంలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే 100 రోజులు కాకముందే ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సర్తాజ్ బేగం,మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ అబూ బాకర్, సీనియర్ నాయకులు ఎస్.కే.అమర్,డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్,ఎస్.సి డిపార్ట్మెంట్,అధ్యక్షులు ఎం.రేణు, బిసి సెల్ అధ్యక్షులు ఎల్. శ్రీనివాస్, ఎస్.టి సెల్ అధ్యక్షుడు ఎల్.రవి, మైనారిటీ అధ్యక్షుడు ఇంతియాజ్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ తాల్ల సతీష్,శ్రీనివాస్,ఎల్. కుమారస్వామి,మంద శివ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**-జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తీక్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శుక్రవారం రోజు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు అలువాల కార్తిక్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కే యూ సెంటర్ లైబ్రరీ గెట్ ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలువాల కార్తీక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ మిగిలి ఉన్న ఖాళీలను అన్ని కలిసి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు యావత్ తెలంగాణ లో ఉన్న నిరుద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది అదేవిధంగా వయోపరిమితిని పెంచి నోటిఫికేషన్ ఇవ్వడం అనేది చాలా అదృష్టంగా భావించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమా వినయ్ కుమార్,సెహ్వాగ్,రాహుల్ వర్ధన్, దారవత్ మహేష్,ఎం డీ, ప్యాయజ్, కే యూ విద్యార్థులు రంజిత్,రమేష్,వరుణ్,కచ్రోజు, ఏసుదాసు, కే యూ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.


# ఉద్యోగుల 12వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

**–ఆహ్వాన సంఘం కన్వీనర్ కర్ర యాదవరెడ్డి,బొద్దున వెంకటేశ్వర్లు పిలుపు**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ తపాలా ఉద్యోగుల 12వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం కన్వీనర్ రైల్వే కార్మిక సీనియర్ నాయకులు కర్ర యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు శుక్రవారం హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేసి పిలుపునిచ్చారు.ఈ జాతీయ మహాసభలు మార్చి 2,3,4 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో విలువైన తపాలా సేవలు అందిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ మహా సభలను చారిత్రక ఓరుగల్లులోని హన్మకొండ లో నిర్వహించాలనే జాతీయ సంఘం నిర్ణయించడం జరిగింది.అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం 12వ జాతీయ మహాసభలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి ఆహ్వాన సంఘంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పోస్టల్ డిపార్ట్మెంట్లో గ్రామీణ తపాలా ఉద్యోగుల కనీస వేతనాలు కనీస సౌకర్యాల కోసం నిరంతరం పోరాడుతున్న తపాలా శాఖలో గుర్తింపు కలిగిన ఏకైక యూనియన్ అఖిల భారత గ్రామీణ తపల ఉద్యోగుల సంఘం అని అన్నారు. ఈ మహాసభలకు దేశ నలుమూలల నుంచి దాదాపు 2000 మంది ప్రతినిధులు హాజరుకానున్నరని, ఈ మహాసభలు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ మహాదేవ నాయకత్వంలో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అసోసియేషన్ సెక్రటరీ ఎల్. ఇంద్ర సేన రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ దారం జనార్ధన్, ఆహ్వాన సంఘం కోశాధికారి మర్రి కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గృహజ్యోతి పథకం జీరో కరెంట్ బిల్లులు ప్రారంభం





తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి
విద్యుత్తు వినియోగదారులు అర్హులైన వారికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం (వాడకం) వినియోగించుకున్న వినియోగదారులకు ఈరోజు ఫస్ట్ తారీకు నుండి జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నది మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎడిఈ లు కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహ జ్యోతి రాని వినియోగదారులు వారి యొక్క ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల ఎంపీడీవో ఆఫీస్ లో మరియు మున్సిపాలిటీ ఆఫీసులో సరిచూచుకొని తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసు నందు వారి యొక్క ఇంటి కరెంట్ బిల్లు మరియు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆఫీసు నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహ జ్యోతి పథకం కింద నమోదు చేయించుకోగలరు జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ఎంపీడీవో ఆఫీసులో పోర్టల్ లాగిన్ అవుతున్నారు కావున మీ యొక్క ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు నెంబరు ఆధార్ కార్డు నెంబరు మీ యొక్క మొబైల్ నెంబరు మరియొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడు కి జీరో బిల్ వస్తున్నది అర్హులైన వినియోగదారులు అందరూ విద్యుత్ సంస్థకు సహకరించగలరని కోరుతూ పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విద్యుత్ అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎఈ లు వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, సోమాచారి, మురళీమోహన్, సైదా, సురేందర్ రెడ్డి, కిరణ్, హేమంత్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కోడి రెక్క శౌరి, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కోడెరెక్క ఇంద్ర కుమార్, మహేశ్వరం రవి, నూనె గోపి, రాధా, జానకి, భీమమ్మ,

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తరంగాలు/తొర్రూరు:
తొర్రూరు మండలంలోని జగ్నా తండాకు చెందిన గోప సక్కు కుమార్తె వివాహ మహోత్సవంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న ,మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్,నాయకులు అచ్చిరెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్, కిషన్ యాదవ్, వెంకట్ రెడ్డి సాయి మల్లు,తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు,వయోవృద్ధులకు సేవ చేస్తే దేవుడికి చేసినట్లే

**–పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

తరంగాలు /పరకాల:
వికలాంగులకు వయోవృద్ధులకు సేవ చేస్తే దేవుడికి చేసినట్లు భావించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎంపిక కాబడిన పరకాల పట్టణ పరకాల నడికుడ, మండలాల వయోవృద్ధులకు. సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సుమారు 5 లక్షల విలువగల వీల్చరులు సహాయ పరికరాలు వృద్ధులు, దివ్యాంగులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అభయహస్తం ఆరు గ్యారెంటీలతో పాటు ప్రతి ఒక్కరు సమాజంలో గౌరవంగా జీవించేలాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. అందరూ లబ్ధిదారులు వారి పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంకా ఎవరైనా లబ్ధిదారులు పరికరాలు తీసుకోనట్లయితే సఖి కేంద్రంలో కానీ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో గాని తీసుకోవచ్చని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సామాజిక సేవ చేస్తున్న మహిళలు అంగన్వాడీ టీచర్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే గాక వారి ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రేవూరి. ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు

**–ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న మనుగొండ ముద్దుబిడ్డ అల్లం. బాలకిషోర్**






తరంగాలు /సంగెం గీసుగొండ మండలం లోని మనుగొండ గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మరణించిన కంపెల్లి. కనకమ్మ మరియు పేర్ల. మల్లయ్య రెండు కుటుంబాలను పరామర్శించి చెరి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు సామాజికవేత్త ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఇట్టి నగదును అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ. రాజు గాడుదుల. బొందాలు పేర్ల. రవి మాదాసి. రాంబాబు మర్రి. క్రాంతి కందికొండ. రాజకుమార్ మర్రి. ఎల్లయ్య తోట. కమలాకర్ ఎంబాడి. మహేందర్ దేవ నాగరాజ్ సర్కిటి. రాజయ్య అనిల్ ఉదయ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి: జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింత ఎల్ల స్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా




నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాప అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జులై 7న ప్రకాశం జిల్లా ఇది మూడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించడం స్థాపించడం జరిగింది. ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ సాధించుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేస్తున్న 2000 సంవత్సరంలో ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మాదిగ మాదిగ ఉప కులాలకు 20వేల ఉద్యోగాలు వస్తే 2000 నుండి 2004 సంవత్సరం వరకు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు రావడాన్ని జీర్ణించుకో లేని మాలలు సుప్రీంకోర్టులో కేసు వేసి వర్గీకరణను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. మళ్లీ వర్గీకరణ సాధించుకునే క్రమంలో మందకృష్ణ మాదిగ అనేక ఉద్యమాలు చేస్తూ వివిధ రూపాలలో ,వివిధ కార్యాలయాల భాగంగా అనేకమంది మాదిగలు ఉద్యమాలలో అసువులు బాసి అమరులు కావడం జరిగింది. అయినా మందకృష్ణ మాదిగ వెనక్కి తగ్గకుండా భయపడకుండా ఉద్యమాన్ని ముందు వరుసలో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి తాటికాయల హరికృష్ణ మాదిగ, తాటికాయల యాకయ్య మాదిగ ,మారెపల్లి మహేష్ మాదిగ ,కొలిపెల్లి యాదయ్య మాదిగ ,తాటికాయల రవి మాదిగ, తాటికాయల యాకయ్య మాదిగ, ఇల్లందుల సోమయ్య మాదిగ, బల్లెపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జఫర్గడ్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన రవియాదవ్

తరంగాలు /జనగామ జిల్లా ప్రతినిధి : జాఫర్ ఘడ్ నూతన ఎస్సై గా రవి యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. జఫర్గడ్ ఎస్సైగా పనిచేసిన ఎం మహేందర్ నెక్కొండ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో ఎస్సై ఎస్ రవి యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.



# ఇండియన్ షాపింగ్ ఫెస్టివల్ ఎక్స్పో ఎగ్జిబిషన్ 2024

**-ఒకే పైకప్పు 50000 వేల కంటే ఎక్కువ రకాలు**
**-కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని చేనేత హస్తకళ వస్తువులు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
మన ఖమ్మంలో ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో ఫిబ్రవరి 10-2024న ఇండియన్ షాపింగ్ ఫెస్టివల్ గొప్పగా ప్రారంభించబడింది. ఇందులో ముంబై ఫ్యాన్సీ జువెలరీస్, ముంబై ఫ్యాన్సీ చెప్పల్స్, రాజస్థానీ మొజ్జి చెప్పల్స్, చాటు మరియు మెహేంది యొక్క ప్రత్యేక కళ, ప్రసిద్ధి మీటర్ కాదు చొక్కా (నాలుగు ముక్కలు 1000 రూపాయలు), సహారాన్ పూర్ యాంటిక్ ఉడాన్ ఫర్నిచర్, ముంబై ఫ్యాన్సీ బ్యాగ్, ఫార్మిల్ జీన్స్ పంత్, రాజస్థానీ ఆచార్ ఎన్, గుజరాతి నామ్కీన్ పా, రాజస్థానీ ముఖ్యాస్, ఖరాజా ఫేమస్ క్రాకరి, బనారసి ఫేమస్ సారీస్, బడోయ్ ప్రసిద్ధ కార్పెట్ ఖలీల్, ఢిల్లీ ఫేమస్ లేడీస్ స్కర్ట్, లేడీస్ ఖాదీ కుర్తి టాప్, రాజ్కోట హస్తకళ పెయింటింగ్, రోజువారి ఉపయోగించే కిచెన్ వేర్ వస్తువులు, మా దగ్గర ఇంకెన్నో రకాల ఐటమ్స్ కలవు. సమయం ఉ:10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మా షాపింగ్ మాల్ తెరిచి ఉంచబడుతుంది. ఉచిత ప్రవేశము, పార్కింగ్ సౌకర్యం కూడా కలదు. ఈ అవకాశం మరికొద్ది రోజులు మాత్రమే తప్పకుండా ఖమ్మం జిల్లా ప్రజలు ఉపయోగించుకోగలరని మీకు ప్రేమ పూర్వక ఆహ్వానము తెలియజేస్తున్నాము. ఎస్ ఆర్ బిజి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల. ఎన్.టి.ఆర్ సర్కిల్ దగ్గర, ఖమ్మం




# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు ధ్యేయం

**-ఉపాధ్యాయ సంక్షేమ నిధి బాండ్లు పంపిణీ చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి -పలిత శ్రీహరి**

తరంగాలు/ నడికూడ:
ప్రోగ్రెసివ్ రికగ్నైటెడ్ టీచర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్లను నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్ కు అందజేశారు. ఈ బాండ్ పేపర్లను పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్ పేపర్లను హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మండలంలోని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు సంఘం ఎప్పుడు ముందుంటుందని ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల యొక్క సంక్షేమం కూడా ముఖ్యమని భావించిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఆ నిధికి సంబంధించిన బాండ్ పేపర్లను శుక్రవారం రోజు ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నందికొండ రఘోత్తమ్ రెడ్డి, నడికుడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు భద్రయ్య, రామయ్య, కోటేశ్వర్, జగదీశ్వర్, రాజేందర్, ఝూన్సీ పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల భద్రత ఇదేనా

**-ఫీజులపై ఉన్న ధ్యాస... విద్యార్థుల భద్రత పట్ల లేదా**

తరంగాలు/కేసముద్రం/
కేసమున మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను స్కూలుకు తరలించే వాహనాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు కళ్లకు కట్టినట్టు ప్రమాదకర దృశ్యాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. కేసముద్రం గ్రామంలో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ వాహనాలు భద్రత లేని టాటా ఏసీ వాహనాల ద్వారా విద్యార్థులకు ఎలాంటి రక్షణ లేని వాహనాల ద్వారా పాఠశాలకు తీసుకొస్తూ మరల వారి వారి ఇళ్లల్లకు చేర్చేది ఇలాంటి భద్రత లేని వాహనాలనే ఉపయోగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ బస్సులనే ఉపయోగిస్తారని అవి కూడా ఆర్టిఏ రూల్స్ ప్రకారం బస్సులకు చుట్టూ ఇనుప జాలితో ఏర్పాటు చేసి విద్యార్థులు తలలు బయటికి పెట్టకుండా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ఏర్పాట్లు ఉంటాయని కానీ ఈ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం మాత్రం అవేవి పట్టింపు లేకుండా అజాగ్రత్తగా వ్యవహరిస్తున్న తీరు పలువురిని ఆశ్చర్యాన్ని గురి చేస్తుందని పలువురు మండిపడుతున్నారు. టాటా మ్యాజిక్ రూల్స్ ప్రకారం సీట్ల కెపాసిటీ ప్రకారం విద్యార్థులను ఎక్కించాలి కానీ విద్యార్థులను పరిమితికి మించి ఈ చిన్న ఆటో వాహనంలో వెనక సీట్లు లేని ప్రదేశంలో విద్యార్థులను డోర్ పై కూర్చోబెట్టి తరలిస్తున్న దృశ్యాలు పలువురుని కలవరం పరుస్తున్నాయని దుయ్యబట్టారు. వేలకు వేలు ఫీజులు తీసుకునే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని ఏదైనా జరగరాని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని చూసిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాలల పట్ల అధికారులు దృష్టి సారించాలని అలాగే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తామని వేలకు వేలు ఫీజులు తీసుకున్న యాజమాన్యం పట్ల చర్యలు చేపట్టి పాఠశాలలోని వాహనాలకు రక్షణ ఏర్పాట్లు చేయించాలని పలువురు సూచిస్తున్నారు.






# ఘనంగా తరాల అర్చన వీరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

తరంగాలు/కేసముద్రం/
శుక్రవారం కేసముద్రం మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి ఆధ్వర్యంలో తరాల అర్చన - వీరేష్ యాదవ్ , జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, కేసముద్రం పరధి లోని 4 అంగన్ బడి సెంటర్స్ లోని పిల్లల కు ఆటలు ఆడుకోవడానికి ఆట సామగ్రి కిట్ లను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్స్ అయాలు పిల్లలు పాల్గొన్నారు. అనంతరం పిల్లల కు పండ్ల పంపిణీ చేశారు. మరియు పేద వారికి 1క్వింట బియ్యాన్ని అందజేయడం జరిగింది.



# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు

**-ఖమ్మం సీపీ సునీల్ దత్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం నగర పరిధిలో ట్రాఫిక్ ?సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నగరంలో ట్రాఫిక్? పరిస్థితిపై పోలీస్ కమిషనర్ శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్? పరిస్థితులను వివరిస్తూ.. ట్రాఫిక్ అధికారులు పవర్?పాయింట్ ?ప్రజంటేషన్? ద్వారా పోలీస్ కమిషనర్ కి వివరించారు. జఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్? ఇబ్బందుల పరిష్కారానికి, ట్రాఫిక్? క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై ట్రాఫిక్ అధికారులకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు ఉపక్రమిస్తే వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందని, ఆ దిశగా అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వున్న ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయటంతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసుల, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి పాల్గొన్నారు.

# మేడిగడ్డ పర్యటన కాదు పాప ప్రక్షాళన యాత్ర

**-ప్రజా సంకల్ప యాత్రకు భారీ స్పందన.**
**-గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి.**



తరంగాలు /పరకాల:
మేడిగడ్డ పర్యటన కాదు కేసీఆర్ పాప ప్రక్షాళన యాత్ర అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు పరకాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ సాయి కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆస్తులను కాలేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మిస్తే అవి ఈరోజు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ శుక్రవారం రోజు మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్నాడని అది బిఆర్ఎస్ పాప ప్రక్షాళన యాత్రగా పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చి బిఆర్ఎస్ చేసిన అబండాలను ఎన్నో ఎత్తిచూపి ఇప్పుడు అధికారం రావడంతోనే వాటిని మర్చిపోయిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందాలతో ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కనుమరుగవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నామని ప్రజలందరూ ప్రజాసంకల్పయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, 17 పార్లమెంట్ స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరేందుకు నాయకులు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. మోడీని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశ ఔన్నత్యాన్ని కాపాడుతారని అన్నారు. ధర్మారావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో బిజెపికి బ్రహ్మరథం పడుతూ జై మోడీ అంటూ స్వాగతం పలికారని రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అత్యధిక సీట్లు గెలుపొందలాని దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా గెలిసి దేశాన్ని అగ్రస్థానానికి తీసుక వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాలిప్రసాద రావు ,యాత్ర ప్రముఖు చాడ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీదర్ ,కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ,డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జు సత్యనారాయణ రావు ,రాష్ట్ర నాయకులు దేవునూరి మేగణాత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ ,కొండి జితేందర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి ఎర్రం రామన్న, ఆసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్, మాదరపు రతన్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జంగిలి నాగరాజ్, ఎరుసడ్ల సదానందం, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కౌన్సిలర్ కొలనుపాక బద్రయ, బెజ్జంకి పూర్ణచారీ, మార్త రాజబద్రయ చిటురి అశోక్, సిరంగీ సతీష్ కుమార్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## ఎస్సై వెంకన్నను కలిసిన
# యంపీపీ కమలాపంతులు

**తరంగాలు/పర్వతగిరి:** పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన గుగులోత్ వెంకన్నను యంపీపీ కమలాపంతులు, వైస్ యంపీపీ రాజేశ్వరరావు, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ మర్యాద పూర్వకంగా కలిసి,శాలువ బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు యాకయ్య, నరేష్, కడ్డి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ అమరవీరుల ప్రాణత్యాగం వృధా కానివ్వం

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ**



**తరంగాలు/ పరకాల:** మాదిగ అమరవీరులకు ఘననివాళి అర్పించి స్థానిక పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం ఏక్ శంకర్ మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవ సమస్య అయినటువంటి ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. వారి యొక్క ఆకాంక్షలు వర్గీకరణ సాధించేంతవరకు మాదిగలు వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో మాదిగలంతా ఏకమై మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరుస్తూ వర్గీకరణ ఉద్యమంలో మన వంతు కర్తవ్యాలను నిర్వహిస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ మాదిగ, పెయింటర్స్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షుడు గోపాల్ మాదిగ, బొచ్చు చంద్రశేఖర్ మాదిగ, మడికొండ నవీన్ మాదిగ, గోల్కొండ కృష్ణ మాదిగ బొచ్చు సంపత్ మాదిగ, రాజేష్ కుమార్, జిల్లెల్ల ప్రవీణ్, రమేష్, రాజు, రాజ్ కుమార్, యాకయ్య, పవన్, రవీందర్ తదితరులు పాల్గొని మాదిగ అమర వీరులకు ఘన నివాళి అర్పించారు.

# పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే ఆయుధం

**-లీడ్ చిల్డ్రన్స్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్ శోభ రాణి...**

**-లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ పుస్తకాల బహుకరణ**





**తరంగాలు/పర్వతగిరి:** లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీడ్ చిల్డ్రన్స్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్ శోభ రాణి లు పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో లైబ్రరీ కి పుస్తకాలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ సొంత ఖర్చులతో విద్యార్థుల కొరకు లైబ్రరీ పుస్తకాలను బహుకరించడం అభినందనీయమని అన్నారు. విద్యా దానం అన్నింటికన్నా గొప్ప దానం అని అన్నారు.అనంతరం కాసుల రవికుమార్ శోబరాణి లు మాట్లాడుతూ పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే ఆయుధమని విద్యార్థులందరూ పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని సమపార్జించాలని ఆ జ్ఞానంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ శోభారాణి దంపతులను కస్తూర్బా పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా, స్వేరో వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్, జంగిలి యాకయ్య, బానోతు రమేష్, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా చేయాలి

**- 50 సంవత్సరాలు దాటిన వారందరికీ 5 వేలు పెన్షన్ ఇవ్వాలి.**

**-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కే.లింగయ్య షెఫర్డ్.**



**తరంగాలు /పరకాల:** గొల్ల కురుములకు నగదు బడిలి ద్వారా గొర్రెలు పంపిణీ చేయాలని. 50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు ఐదువేల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల, మేకల కావర్లకు రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని కోరుతూ శుక్రవారం రోజున పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య షెఫర్డ్. అఖిల భారత యాదవ మహాసభ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బట్ట మేకల భరత్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017 సంవత్సరంలో గొర్ల, కురుమలందరికి గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పి మొదటి విడత జిల్లాలో పూర్తి చేసింది. 2వ విడతలో 7,318 మందిలను ఎంపిక చేసింది. ఇందులో 2213 ముంచి ద్వారా డిడీలు కట్టించి 1184 మందికి పంపిణి చేసింది. మిగతా 1073 మందికి పంపిణి చేయాల్సి వుంది. వీరందరూ కూడా 3 సంవత్సరాల క్రితమే అప్పులు తెచ్చి డిడీలు కట్టినారు. తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. తప్ప గొర్రెల పంపిణి జరగలేదు. అలాగే ఐనవోలు మండలం సింగారం, హసన్ పర్తి మండలంలో 530 మంది లబ్దిదారులను ఎంపిక చేయలేదు. అలాగే ప్రమాద వశాత్తు మరణించిన గొర్రెల, మేకల పెంపకం దారులకు రూ.10లక్షల ఎక్స్రేషియో ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాము 1. గొల్ల కురుములందరికి నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలి. 2. ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపర్లు అందరికి రూ.10 లక్షల ఎక్స్రేషియో ఇవ్వాలి. 3. 50 వంటలు దాటిన గొర్ల, కురుములందరికి రూ. వేల పెన్సన్ ఇవ్వాలి గొర్రెల, మేకల మేతల కోసం 559 , 1016 జివోల ప్రకారం ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలను, తుమ్మ చెట్లను సొసైటీలకు ఇవ్వాలి. 4. పశు సంవర్షక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. 5. చదువుకున్న యువతి, యువకులకు 70% సబ్సిడితో బ్యాంకుతో సంబందం లేకుండా ఋణాలు ఇవ్వాలి. 6. గొర్రెల, మేకలకు వస్తున్న వివిధ రోగాలకు మందులు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి పోటు రాజకుమార్, రమేష్. కృష్ణమూర్తి మండల అధ్యక్షుడు సమ్మయ్య గంద్రకోటి పవన్ పరశు రాములు. మెరుగు శివ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ప్రజాహిత యాత్రకు భారీగా తరలివచ్చిన జనం

**-బండి సంజయ్ కి"అడుగడుగునా జన నీరాజం"**

**-భద్రయ్య ఆహ్వానం మేరకు ఈటల నివాసానికి వెళ్లిన సంజయ్**

**-ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల్లో కొనసాగిన యాత్ర**

**-సంజయ్ వెంట కదిలిన మహిళలు, వృద్దులు...**

**-కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించాలంటూ సంజయ్ ను కోరిన ప్రజలు**

**-సెల్ఫీలు దిగేందుకు పోటీ పడిన యువత**



**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:** "అక్కా బాగున్నవా అన్నా ఏం చేస్తున్నవే.... అవ్వా ఆరోగ్యం ఎట్లుందే అంతా బాగే కదా..." ప్రజాహిత యాత్రలో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల్లో పాదయాత్ర చేస్తున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ గడప గడపకు వెళుతూ అందరికీ అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటిస్తున్న తీరు ఇది. శుక్రవారం సాయంత్రం కమలాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైన ప్రజాహిత యాత్ర మర్రిపల్లిగూడెం, మల్యాల మీదుగా ఇల్లందకుంట, జమ్మికుంట రూరల్ మండలాల్లోని గ్రామాల్లో దిగ్విజయంగా కొనసాగింది. యాత్రకు అడుగడుగునా జననీరాజనం పడుతున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ప్రజాహిత ప్రారంభానికి పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, వృద్దులు తరలి వచ్చి పూలు చల్లి, మంగళహారతి పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటల భద్రయ్య ఆహ్వానం మేరకు స్థానిక బీజేపీ నేతలతో కలిసి ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి తేనీరు సేవించారు. అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగిస్తూ హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ పార్టీల వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. అనంతరం ప్రజలతో కలిసి మర్రిపల్లిగూడెంలో పాదయాత్ర చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో స్థానికులతో కలిసి నడిచారు. గడప గడపకు తిరుగుతూ సంజయ్ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అయోధ్య కరసేవలో పాల్గొన్న లక్ష్మన్న కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతోపాటు అవసరమైన సాయాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం హుజూరాబాద్ నియోజక వర్గంతోపాటు కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట రూరల్ మండలాల అభివృద్ధికి ఇచ్చిన నిధులను బండి సంజయ్ ప్రజల సమక్షంలోనే వెల్లడించారు. యాత్రలో భాగంగా ప్రజలు పెద్ద ఎత్తున బండి సంజయ్ వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వాపోయారు. మహిళలకు నెలనెలా రూ.2500లు ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇవ్వడం లేదని రైతులు, ఎకరాకు తమకు సైతం రూ.12 వేలు ఇస్తానని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదని వ్యవసాయ కూలీలు సంజయ్ వద్ద మొరపెట్టుకున్నారు. తమకు ఉండటానికి ఇల్లు లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదని, ప్రజా పాలనలోనూ దరఖాస్తు చేసుకున్నామని కమలాపూర్, ఇల్లందకుంట మండలాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమకు నెలనెలా రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని ఆశపడి ఓటేశామని... 80 రోజులైనా ఇవ్వలేదని పలువురు వృద్దులు బండి సంజయ్ ఎదుట వాపోయారు. తమకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం చేయాలని కోరడం గమనార్హం. ప్రజాహిత యాత్రలో



భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై సంజయ్ నిప్పులు చెరిగారు. 6 గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 80 రోజులు దాటినా అమలు చేయకుండా డ్రామాలాడుతుంటే... గత పాలనలో చేసిన అవినీతి బయటపడకుండా కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ ఛలో మేడిగడ్డ పేరుతో నాటాకాలాడుతూ ప్రజా సమస్యలను, హామీల అమలును పక్కదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మరోవైపు సంజయ్ యాత్రతో బీజేపీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోమారు ఎంపీగా సంజయ్ ని గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. కడపటి సమాచారం అందే నాటికి జమ్మికుంట రూరల్ మండలంలోని గ్రామాల్లో ప్రజాహిత యాత్ర కొనసాగుతోంది. ఈరోజు రాత్రి జమ్మికుంట రూరల్ మండలంలోని వావిలాల గ్రామంలో బండి సంజయ్ బస చేయనున్నారు.

# విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా

**-ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్**

**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండల అమీనాపురం గ్రామంలో ఉన్నటువంటి జ్యోతిబా పూలే పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్. విద్యార్థుల ప్రాణాలంటే లెక్క లేదా అంటూ ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే విద్యార్థులును తమ సొంత పిల్లలగా చూసుకోవాలని, వారికి ఏమైనా ఇబ్బందులకు గురిచేసిన విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే కఠినమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించిన ఎమ్మెల్యే.



# మంత్రి పై పూలవర్షం కురిపించి అభిమానం చాటుకున్న ప్రజలు

-మంత్రి కొండా సురేఖకు అడుగడుగునా జన నీరాజనం
-మంత్రితో చేయి కలిపేందుకు పోటీపడ్డ అభిమానులు
-అందరి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రి
-ఈ అపూర్వ ఘట్టానికి వేదికగా నిలిచిన వరంగల్ తూర్పు నియోజకవర్గం 19 వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్
-ప్రజల హర్షధ్వానాల మధ్య 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్,రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించిన మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ






తరంగాలు/హన్మకొండ ప్రతినిధి
దశాబ్ది బిఆర్ఎస్ పాలన తెలంగాణ రాష్ట్రాన్ని శతాబ్ది వెనక్కు నెట్టిందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు.బిఆర్ఎస్ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రస్థానాన్ని సాగిస్తున్నదని మంత్రి తెలిపారు.వరంగల్ తూర్పు నియోజక వర్గం 19 వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద ప్రశేశపెట్టిన 200 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ప్రవే శపెట్టిన రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను మంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాలను ప్రారంభిస్తున్న సందర్భంగా మంత్రి సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు మరో రెండు పథకాలను ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు.బిఆర్ఎస్ పాలనలో అరిగోసను అనుభవించిన ప్రజలు తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే తమ బతుకులు బాగుపడతాయని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందనే ధీమాతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో బిఆర్ఎస్ పార్టీ సాధించలేనిది, రెండు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించి చూపించడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక మిగతా పథకాలు ఎప్పుడు అమలు చేస్తారంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి, పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కోట్లు గడించి,నిరుపేదల జీవితాలను బుగ్గిపాలు చేసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే,అది బిజెపిపార్టీకి ఓటు వేసినట్లేనని, బిఆర్ఎస్ వాళ్ళు బిజెపి కి అమ్ముడుపోయారనే విషయాన్ని ప్రజలు గమనించాలని హెచ్చరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారంలో బిఆర్ఎస్ నాయకుల తీరు హాస్యాస్పదంగా ఉన్నదని, ప్రజలు వాళ్ళ వేషాలు గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగి ప్రజాధనం దుర్వినియోగం అయినా, ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ప్రజల దృష్టిలో ఇంకా చులకన అవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయుకుడు కెటిఆర్ కు అధికారంలో ఉన్నప్పుడు కండ్లు నెత్తికెక్కి,ఇప్పుడే కండ్ల ముందు మేడిగడ్డ కూలిపోతున్నా తప్పుడు నివేదికలిస్తున్నారంటూ ఇంకా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమల్లో భాగంగా మిగతా గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు.సోనియా గాంధీ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు ప్రజా సంక్షేమానికై నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని,వారి జీవితాలను సుసంపన్నం చేసే దిశగా పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం వర్ధిల్లి,ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.యువత భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ భరోసా నిస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని,ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణకు సహకారం అందివ్వాలని మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

## వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశం




తరంగాలు /భద్రాద్రి కొత్తగూడెం//ప్రతినిధి
వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంచినీరు సరఫరా, మున్సిపాలిటీలు పంచాయతీల పరిధిలోని గ్రామ ప్రజలకు నీటి కొరకు రాకుండా ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో జిల్లాలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మోటార్ రిపేర్లు, హ్యాండ్ పంప్ రిపేర్ చేయించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీలలో నీటి పరిశుభ్రత, నీటి సరఫరాపై సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు రోజువారి సమీక్ష జరుపుకోవాలని అన్నారు. రాబోయే ఎండలో కాలం తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టనున్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో తీవ్ర నీటి ఎద్దడి వున్న గ్రామాలను గుర్తించి వాటి నివారణకు యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేయాలన్నారు. నీటి ఎద్దడి గల ప్రాంతాలలో అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో గల మంచినీటి ట్యాంకులను ప్రతినెలా 1,11,21 తేదీలలో విధిగా శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశుభ్రంగా ఉంచాలని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి శుక్రవారం డ్రై డేగా పరిశుద్ధతపై దృష్టి సారించి మున్సిపాలిటీలు మరియు గ్రామాలు శుభపరచుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం జిల్లాలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి విద్యాచందన, జెడ్పిసిఓ ప్రసూన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కు రెండు పేజీల భారీ లేఖ

- చచ్చేవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటా
- హరిరామ జోగయ్య

తరంగాలు- అమరావతి
గత కొద్ది రోజులుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు లేఖల మీద లేఖలు రాస్తున్న హరిరామజోగయ్య మరోసారి బాంబు పేల్చారు. ఈసారి పవన్‌కు రెండు పేజీల భారీ లేఖను రాసిన హరిరామజోగయ్య.. కొందరు కావాలనే ఇద్దరి మధ్య తగువులు పెడుతున్నారని ఆరోపించారు. జనసేన బాగుకోసం సూచనలిస్తుంటే, తట్టుకోలేని కొందరు నేతలు, తనను వైసీపీ కోవర్ట్ అంటారా? అని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం తప్పా? అని జోగయ్య ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జనసేనకు మంచి ఆదరణ లభిస్తోందని. మరీ ముఖ్యంగా 40 స్థానాల్లో బలం ఉంటే 24 సీట్లే తీసుకోవడం ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. దుర్బుద్ధితోనే తెలుగుదేశం పార్టీ తక్కువ సీట్లు ఇచ్చిందని కార్యకర్తలు అనుకుంటున్నారని హరిరామ జోగయ్య అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన సహకారం లేకుండా తెలుగుదేశం పార్టీ ఒంటరిగా గెలవడం అసాధ్యమన్నారు. అందుకే, జనసేనతో చంద్రబాబు జతకట్టారన్నారు జోగయ్య. నిజమైన మిత్రులెవరో.. శత్రువులెవరో తెలుసుకోవాలని పవన్ కల్యాణ్‌కు హితవు పలికారు జోగయ్య. తాజాగా పవన్ కల్యాణ్‌కు రాసిన లేఖలో పలు ఆసక్తికర విషయాలను ప్రస్తావించారు హరిరామ జోగయ్య. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే, జనసేనను నిర్వీర్యం చేస్తారని జోగయ్య జోస్యం చెప్పారు. అధికారంలోకి వస్తే పవన్ స్థానం ఏంటని అడగడం తప్పా? అన్నారు. చంద్రబాబుకు మీరు దాసోహమైనట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఇష్టమున్నా లేకపోయినా చచ్చేవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటానని జోగయ్య స్పష్టం చేశారు. అంతేకాదు మిమ్మల్ని డిప్యూటీ సీఎం చేయాలన్నా టీడీపీ పొలిట్‌బ్యూరో అనుమతి కావాలని లోకేష్ అనడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. టీడీపీ-జనసేన కూటమిలోకి బీజేపీ రాకుండా అడ్డుపడుతున్నదీ చంద్రబాబు కాదా? అని ఆయన ప్రశ్నించారు. వైసీపీని ఓడించాలంటే బీజేపీని కూడా కూటమిలో ఉండాలని జోగయ్య సూచించారు. అంతకుముందు హరిరామజోగయ్య ఇదే రకమైన లేఖను విడుదల చేశారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు దక్కిన సీట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనసేనకు కేవలం 24 సీట్లు ఇవ్వడం ఏంటని.. పార్టీ పరిస్థితి అంత దయనీయంగా ఉందా అని ప్రశ్నించారు. జనసేన శక్తిని పవన్ తక్కువగా అంచనా వేసుకుంటున్నారని కామెంట్ చేశారు. 24 సీట్ల కేటాయింపు జనసైనికులను సంతృప్తి పరచలేదని.. రాజ్యాధికారంలో వాళ్లు జనసేన వాటా కోరుకుంటున్నారని చెప్పారు. పొత్తు ధర్మం ప్రకారం సీట్ల కేటాయింపు జరగలేదని ఆరోపించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



తరంగాలు/కేసముద్రం/
మహబూబాబాద్ శాసనసభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్యా ఉమా-మురళి నాయక్ కేసముద్రం మండలం ఇంటికన్నే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రజులపటి మల్లయ్య, కూతురు రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్యా ఉమా-మురళీ నాయక్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు ఆల్లం నాగేశ్వర్ రావు,పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డీ, మాజీ సర్పంచ్ సారయ్య, అల్లం వెంకన్న,యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,పాలేపక నాగరాజు, ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, బడవత్ సుమన్, బొడ విక్కి, హరి కృష్ణ,యశ్వంత్ గౌడ్,తండా వెంకన్న, రమేష్, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కీర్తికి మారుగ్గైనా వైద్యం అందిచండి

-వైరా గురుకుల ప్రిన్సిపాల్ విజయకుమారి




తరంగాలు /ఖమ్మం /
వైరా గురుకుల ఏడవ తరగతి విద్యార్థిని జంగం కీర్తి కి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో ఆపేండిసైట్ ఆపరేషన్ చేయడం తో ఆ గురుకుల ప్రిన్సిపాల్ జి .విజయకుమారి తెలంగాణ సోషలిస్టుస్టూడెంట్అసోసియేషన్ రాష్ట్రవర్కింగ్ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు చందు, పే బ్యాక్ టు సొసైటీ స్థాపకులు జె లక్ష్మణ్ రావు లు, కీర్తి ని పరామర్శించివారి తల్లిదండ్రులకు ధైర్యాన్నిచ్చి హాస్పిటల్ ఆర్ ఎమ్ ఓ తో మాట్లాడి మంచి వైద్యం అందించమని కోరాము.

## ఒక్కొక్కటిగా వెలుగులోకి బెట్టింగ్ యాప్ అక్రమాలు

– మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసు.. రూ.580 కోట్లు స్తంభింపజేసిన ఈడీ

తరంగాలు-ఢిల్లీ:




ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం సృష్టించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ, ముంబయి. కోల్‌కతాలలో దాడులు నిర్వహించిన ఈడీ యాప్ ప్రమోటర్‌కి చెందిన రూ.580 కోట్లు స్తంభింపజేసింది. ఏడాదికిపైగా ఈ విచారణ కొనసాగుతుండగా.. బెట్టింగ్ యాప్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ.1200 కోట్లకుపైగా ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. 9 మందిని అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 28న కోల్‌కతా, గురుగ్రామ్, ఢిల్లీ, ఇండోర్, ముంబయి, రాయ్‌పుర్‌లోని వివిధ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.1.86 కోట్ల విలువైన నగదు, రూ.1.78 కోట్ల విలువైన వస్తువులను ఈడీ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. కోల్‌కతాకు చెందిన టిబ్రేవాల్ అనే వ్యక్తి దుబాయ్‌లో ఉంటున్నట్లు ఈడీ తెలిపింది. అతను మహాదేవ్ యాప్ ప్రమోటర్లతో భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు ఈడీ పేర్కొంది. ఆయనకు చెందిన రూ.580 కోట్ల విలువైన సెక్యూరిటీ హోల్డింగ్‌లను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద స్తంభింపజేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈ యాప్ ద్వారా వచ్చిన అక్రమ నిధుల్ని ఛత్తీస్‌గఢ్‌లోని రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్‌లకు లంచాలు చెల్లించడానికి ఉపయోగించారని ఈడీ ఆరోపిస్తోంది. యాప్ ప్రధాన ప్రమోటర్లుగా సౌరభ్ చంద్రకార్, రవి ఉన్నారు.

## నాగార్జునసాగర్ నుంచి ఏపీకి నీటి విడుదల

తరంగాలు-అమరావతి :
ఏపీలోని రెండు జిల్లాలకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి మూడు టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు. ఫిబ్రవరి 1 న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఏపీ నీటి వాటా కింద నీటిని విడుదల చేశారు. ఈ మేరకు కృష్ణా బోర్డు చెందిన అధికారులు సాగర్ కుడి కాలువ హెడ్‌రెగ్యులేడర్ నుంచి రెండు రాష్ట్రాల ఇంజినీర్ల సమక్షంలో విడుదల ప్రారంభించారు. రోజుకు 6వేల క్యూసెక్కుల చొప్పున మొత్తం 3 టీఎంసీల నీటిని 9 రోజుల పాటు విడుదల చేయనున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో తాగునీటి అవసరాలకు నీటిని వినియోగించనున్నారు.





## వైమానిక దళ ఆపరేషన్ ఆధారంగా ఆపరేషన్ వాలెంటైన్

తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ. పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా దాడిలో 40 మంది భారత సైనికులను పొట్టను పెట్టుకున్న ఉదంతం అందరికీ తెలిసినదే. దానికి ప్రతిగా భారత వైమానిక దళం పాకిస్థాన్లోని టెర్రరిస్ట్ క్యాంపులను విచ్ఛిన్నం చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా ఈ కథ ఆ సంఘటన ఆధారంగా తీసుకున్నదే. అయితే తెలుగులో ఇలాంటి యుద్ధ నేపథ్యం ఉన్న సినిమా రావటం ఇదే మొదటిసారి. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరం, ప్రేక్షకులకి నమ్మించే విధంగా కూడా ఉండాలి, అలాంటి సన్నివేశాలు కూడా చూపించగలగాలి. ఇవన్నీ కాకుండా దేశభక్తి అనే భావోద్వేగంతో పాటు మనుషుల మధ్య కూడా ఆ భావోద్వేగాలు కనిపించాలి. అప్పుడే ఈ తరహా సినిమాలు విజయం సాధిస్తాయి. ఇక ఈ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాకు వస్తే దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ తన పరిధి మేరకు చేసాడు అని చెప్పొచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న లోటుపాట్లు వున్నా తెలుగు సినిమాలో ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా తీయడం హర్షించదగ్గ విషయమే. ఇంతకుముందు హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' సినిమా కూడా ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా అవడం ఆసక్తికరం. ఇప్పుడు ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా కూడా అదే నేపద్యంలో వచ్చింది. ఇందులో దేశభక్తి కనిపిస్తుంది కానీ సినిమాలో భావోద్వేగాలు అంతగా కనిపించవు, కొన్ని దగ్గర్ల మరీ గ్రాఫిక్స్ అని అర్థం అయిపోతుంది. ఇది వ్యాపారాత్మకంగా నడుస్తుందా నడవదా అన్న విషయాన్ని పక్కన పెడితే వరుణ్ తేజ్ లాంటి నటుడు ఇలాంటి సినిమాతో ముందుకు రావడం హర్షణీయం.

## టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం



క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.

## పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త
## సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

## విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకోచ్చాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్. విజయ్ దేవరకొండ మరోవైపు జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కూడా నటించనున్నాడు పోలీస్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.






Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**